క్లుప్తంగా

పేద మహిళలకు చీరల పంపిణీ

తెనాలిఅర్బన్: ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పుట్టిన రోజును పురస్కరించుకుని మేకల సురేష్ ఆధ్వర్యంలో మారీసు పేటలో మంగళవారం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మేకల రవి, పొన్నెగంటి రమేష్, పెదలంక వెంకటేశ్వరరావు, వేజండ్ల శ్రీకాంత్, ఎ.సీమోను, పెదపూడి కిరణ్, పినపాటి వందన్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

త్రివర్ణశోభితం..ఆంజనేయం



తెనాలి: అజాదీ కా అమృత్ మహోత్సవ్ ముగింపు, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పట్టణ మఠంబజారులో వేంచేసియున్న శ్రీవీరాంజనేయస్వామికి జాతీయజెండాను ప్రతిబింబించేలా విశేష అలంకరణ చేశారు. మంగళవారం విశేష పూజాకార్యక్రమాల్లో భాగంగా ఆలయ అర్చకుడు శ్రీనివాసశర్మ ఈ అలంకారం చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో, ఆలయ మహిళా భక్తబృందం పాల్గొని దేశభక్తిని చాటారు.

విద్యార్థులకు నగదు బహుమతులు

తెనాలిరూరల్: పెదరావూరు జెడ్పీ హైస్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం వైభవంగా జరిగాయి. పాలడుగు రంగయ్య, అన్నపూర్ణ ట్రస్ట్ తరుపున 16 పాఠశాలల్లో 10వ తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు రూ.ఐదు వేలు చొప్పున ప్రోత్సాహక నగదు బహుమతులు ఇచ్చారు. అలాగే రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం ట్రస్ట్ నిర్వాహకులు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన 12 మందికి ప్రైజులు ఇచ్చారు. మిత్ర వెల్ఫేర్ అసోసియేషన్ తరుపున స్కూల్లో 500లకు పైగా మార్కులు వచ్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కాకి రమాదేవి, కాకి మనోజ్, పూర్వ విద్యార్థుల అసోసియేషన్ అధ్యక్షులు ఈదర వెంకట పూర్ణచంద్, స్కూల్ హెచ్‌ఎం పి.సరళ, రోటరీ క్లబ్ కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే శివకుమార్ జన్మదిన వేడుకలు



తెనాలి: ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ జన్మదిన వేడుకలు మంగళవారం స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిపారు. ఎమ్మెల్యే శివకుమార్‌ను కలిసి పుష్పగుచ్ఛాలను అందజేసి, శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. 4వ వార్డుకు చెందిన పార్టీ నాయకుడు షేక్ నాగూర్‌బాబు ఆధ్వర్యంలో 'తెనాలి ముద్దుబిడ్డ శివన్న' అనే టైటిల్‌తో చిత్రీకరించిన వీడియోపాట సీడీని ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నసీం, వైస్‌చైర్మన్లు మాలేపాటి హరిప్రసాద్, అత్తోట నాగవేణి, జడ్పీటీసీ పిల్లి ఉమాప్రణతి, తెనాలి ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు, కొల్లిపర ఎంపీపీ భీమవరపు పద్మావతి సంజీవరెడ్డి, తెనాలి మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ అవుతు సీత నగేష్‌రెడ్డి, పలువురు కౌన్సిలర్లు ఎమ్మెల్యే శివకుమార్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ నాయకులు తెనాలి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు దేసు శ్రీనివాసరావు, ఆర్య వైశ్య సంఘాల సమన్వయకర్త మద్దాళి శేషాచలం, వాసవీ సేవాదళ్ నేతలు చుండూరు సాయి, భాస్కరుని లక్ష్మీనారాయణ, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు మన్నవ ప్రభాకర్, కావేటి నిర్మల, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ డైరెక్టర్ ప్రసాదం బాలగురవమ్మ, కొండవీటి సేవాసమితి అధ్యక్షుడు పేరం సంజీవరెడ్డి, చేనేత సహకార సంఘం చైర్‌పర్సన్ దామర్ల విజయరాణి, నియోజకవర్గంలోని వివిధగ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పట్టణ కౌన్సిలర్లు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపినవారిలో ఉన్నారు. తెనాలి డీఎస్పీ బి.జనార్ధనరావు, పట్టణంలోని నలుగురు సీఐలు కె.చంద్రశేఖర్, ఎస్.వెంకటరావు, ఎస్.రమేష్‌బాబు, కె.శ్రీనివాసరెడ్డి, ఎస్ఐలు, తెనాలి మండల తహసీల్దార్ కె.రవిబాబు, కొల్లిపర మండల తహసీల్దార్ జి.నాంచారయ్య, ఐసీడీఎస్ సీడీపీఏ సునీత, వ్యవసాయశాఖ ఏడీఏ ఉషారాణి ప్రభృతులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపినవారిలో ఉన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వందలాదిమంది తరలివచ్చి శుభాకాంక్షలు చెప్పారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవాలు
- మహనీయుల స్ఫూర్తిగా దేశాభివృద్ధి: ఎమ్మెల్యే శివకుమార్
- 'సంక్షేమం'తో ప్రజలకు మేలు చేస్తున్న ప్రభుత్వం: సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ
- తెనాలి నిండుగా.. జెండా పండుగ



జెండా వందనం చేస్తున్న సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ



మున్సిపల్ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శివకుమార్, ఖలేదా నసీం

తెనాలి: తెనాలి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రాంగణంలో జాతీయ జెండా స్థూపం వద్ద ప్రత్యేకంగా అలంకరించారు. సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తెనాలి డివిజనులో అమలు తీరును ప్రస్తావించారు. డివిజనులో రైతుభరోసా, పీఎం కిసాన్ పథకాల కింద 23,463 మంది రైతులకు రూ.21.3 కోట్లను వారి ఖాతాల్లో జమచేసినట్టు తెలిపారు. వైఎస్సార్ యంత్ర సేవా పథకం కింద రూ.2 కోట్ల విలువైన వ్యవసాయ పరికరాలను అందజేశామన్నారు. నవరత్నాలు–పేదలందరికీ ఇళ్ల పథకం కింద డివిజనుకు రూ.3,968 కోట్లు కేటాయించినట్టు గుర్తుచేశారు. మొత్తం 28,144 ఇళ్ల మంజూరయ్యాయని చెబుతూ వీటిలో ఇప్పటి వరకు 5,295 ఇళ్ల పూర్తయినట్టు వివరించారు. రేషను కార్డులు, ఎండీయూ వాహనాలతో ఇంటికే రేషను పంపిణీ గురించి వివరించారు. అనంతరం స్వాతంత్ర్య యోధుల కుటుంబ సభ్యులు నాగరత్నమ్మ, నూర్జహాన్‌లను సత్కరించారు. రెడ్‌క్రాస్, తెనాలి శాఖ చైర్‌పర్సన్ ముమ్మనేని భానుమతి, కార్యవర్గంలోని పి.రామరాజు, పెనుగొండ వెంకటేశ్వరరావు, డాక్టర్ పావనీ ప్రియాకం, నాళం శ్రీమన్నారాయణ తదితరులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. తహసీల్దార్ కె.రవిబాబు, డీటీ హెనాప్రియ, సబ్‌కలెక్టర్ కార్యాలయ ఏవో వెంకటస్వామి, ఉద్యోగులు పాల్గొన్నారు.

మహనీయుల స్ఫూర్తిగా దేశాభివృద్ధికి కృషి

తెనాలి: దేశానికి స్వాతంత్ర్య సాధనకు ఎన్నో త్యాగాలు చేసిన మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి కృషిచేయాలని తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఆకాంక్షించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శివకుమార్ హాజరయ్యారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నసీమ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుపడిందని చెప్పారు. పట్టణంలో నీటికొరత లేకుండా చూసేందుకు మరొక ఓవర్‌హెడ్ ట్యాంకును నిర్మించాలని భావించినట్టు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు పేదలకు అందేలా పనిచేయాలని ఉద్యోగులకు సూచించారు. ఎమ్మెల్యే శివకుమార్ చేతులమీదుగా ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు మాలేపాటి హరిప్రసాద్, అత్తోట నాగవేణి, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు. అనంతరం మెప్మా కార్యాలయంలో ఎమ్మెల్యే శివకుమార్ జన్మదినం సందర్భంగా ఆయన సమక్షంలో మెప్మా ఉద్యోగులు కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉప్పొంగిన దేశ భక్తి

తెనాలిటౌన్: ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో దేశభక్తి ఉప్పొంగింది. కొత్తపేటలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు ఎగురవేశారు. విద్యార్థులకు బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఎంపీడీవో ఎల్.విజయాలక్ష్మిణ్, ఎంఈవో ఎంలక్ష్మీనారాయణ, ఏవో ప్రతాపరెడ్డి, పీఆర్‌ఏఈ వెంకటేశ్వరావు, ఎంపీటీసీ సభ్యురాలు నాగదేవిక, కార్తీకేయ, సిబ్బంది పాల్గొన్నారు.

- మార్కెట్ కమిటీ కార్యాలయంలో యార్డు చైర్మన్ అవుతు సీత నగేష్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు. ఉన్నతశ్రేణి కార్యదర్శి జెవి.సుబ్బారావు, వైస్‌చైర్మన్ ముపుగళ్ళ కృష్ణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.
- కఠెవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ కనపర్తి శశికుమార్ జెండా ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సభ్యురాలు పిల్లి ఉమాప్రణతి, ప్రధానోపాధ్యాయులు తాటి శ్రీధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.
- కొలకలూరులోని శాఖగ్రంథాలయంలో ట్రాన్స్‌కో ఏడీఈ కోడూరి సుదర్శన్‌బాబు జెండా ఆవిష్కరణ చేశారు. గ్రంథాలయాధికారిణి కడియాల సుజాత, వెంకటేశ్వరరావు, గోపీనాథ్, సుబ్బారావులు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ హైస్కూల్లో కమిటీ చైర్మన్ పినాటి అనిల్‌కుమార్ జెండా ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాలు మాచర్ల నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.
- నందివెలుగులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు మేము సైతం సంస్థ ఆధ్వర్యంలో నగదు బహుమతులు అందజేశారు. గ్రామ సర్పంచ్ దూళిపాళ్ళ పవన్‌కుమార్, ఎంపీటీసీ సభ్యులు షిలార్ జానీ, మేముసైతం గౌరవాధ్యక్షులు సుధాకర్, కసుకుర్తి జడ్సన్, వేముల మహేష్, మేముసైతం అధ్యక్షులు కల్యాణం సాంబశివరావు, కార్యదర్శి సుకూర్‌బాషా, విద్యార్థులు పాల్గొన్నారు.
- వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏడీఏ ఉషారాణి, జలవనరులశాఖ కార్యాలయంలో ఈఈ మల్లిఖార్జున్, ఐసీడీసీ కార్యాలయంలో సీడీపీవో సునీత, విద్యుత్‌శాఖ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వివి.చిరంజీవిలు పతాకావిష్కరణ చేశారు. కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.



అయితానగర్‌లో స్వాతంత్ర దినోత్సవ కేక్‌ను కట్‌చేస్తున్న ఎమ్మెల్యే శివకుమార్



జూనియర్ న్యాయవాదులకు గ్రంథాలను అందజేస్తున్న న్యాయమూర్తి మాలతి

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

కొల్లిపర: స్థానిక ఎంపీడీఓ, తహసీల్దారు కార్యాలయాల్లో ఇన్‌చార్జి ఎంపీడీఓ వి.చంద్రమోహన్, తహసీల్దారు జి.నాంచారయ్య ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎంపీపీ భీమవరపు పద్మావతి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, జెండా వందనం గావించారు. ఎంఈవో సాల్మన్‌రాజ్, ఎంఈవో 2 ఝాన్సీ, ఎస్ఐ ఆర్. రవీంద్రారెడ్డి, విద్యుత్ ఏఈ పి.ప్రదీప్‌కుమార్ తమ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జెండా వందనం గావించారు.

రెపరెపలాడిన జాతీయ జెండా

తెనాలిఅర్బన్: స్వాతంత్ర్య దినోత్స వేడుకలను పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అక్కడ ఏర్పాటు చేసిన జాతీయజెండాలను ఎగురవేసి సెల్యూట్ చేశారు. మిఠాయిలు పంపిణీ చేశారు. జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయంలో డాక్టర్ అన్నపూర్ణ, డిప్యూటీ డీఈవో కార్యాలయంలో నిర్మల, ఎంఈవో కార్యాలయంలో లక్ష్మీనారాయణలు జాతీయ జెండాలు ఎగురవేశారు. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో అందరూ పనిచేయాలని పలువురు అధికారులు సూచించారు.

- బుర్రిపాలెం రోడ్డులోని ఏఎస్ఎన్ ఫార్మసీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ కె.వెంకటరమణ జాతీయ జెండాను ఎగురవేశారు.
- జేఎంజే కళాశాలలో హిందూ కళాశాల తెలుగుశాఖాదిపతి డాక్టర్ మల్లికార్జునరావు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సిస్టర్ థెరిస్సా, వైస్ ప్రిన్సిపల్ శారద, తదితరులు పాల్గొన్నారు.
- రోటరీ క్లబ్ ఆఫ్ వైకుంఠపురం ఆధ్వర్యంలో రామలింగేశ్వరపేటలోని మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోగినేని ఉమ జెండాను ఎగురవేశారు. అనంతరం పాఠశాలకు రెండు సీలింగ్ ఫ్యానులు అందజేసి విద్యార్థులకు జాతీయ జెండాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ కన్నెగంటి మురళీకృష్ణ, క్లబ్ అధ్యక్షులు పావులూరి రాంబాబు, ఈదర వెంకట పూర్ణచంద్ పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

తెనాలిరూరల్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రజలు ఆనందోత్సాహాలతో మంగళవారం జరుపుకున్నారు. వాడ వాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పాఠశాలలు, ప్రభుత్వ, రాజకీయపార్టీల కార్యాలయాలతో పాటు, ప్రధాన కూడళ్లలో జాతీయ జెండాను ఎగురవేసి, గౌరవ వందనం సమర్పించారు. తెనాలి కోర్టుల ప్రాంగణంలో 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి. మాలతి జాతీయ జెండాను ఎగురవేశారు. తెనాలి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మందలపు వేణుగోపాల్ జెండా వందనం గావించారు. న్యాయమూర్తులు వై. బెన్నయ్యనాయుడు, ఎం. శ్రీధర్, పి.రాజశేఖర్, జె. శ్రీసీత, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. జూనియర్ న్యాయవాదులకు న్యాయ గ్రంథాలను అందజేశారు. తెనాలి సబ్ డివిజనల్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంపైన డీఎస్పీ బి. జనార్దనరావు, వన్‌టౌన్, టూటౌన్, రూరల్ సర్కిల్ కార్యాలయాల్లో సీఐలు కె.చంద్రశేఖర్, ఎస్. వెంకట్రావు, ఎస్. రమేష్ బాబు, కె. శ్రీనివాసరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. తెనాలి జీఆర్పీ పోలీసుల ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఎస్ఐ ఎల్. సరస్వతి జాతీయ జెండాను ఎగురవేశారు.

- రామలింగేశ్వరపేటలోని షారోన్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా రిటైర్డ్ డీఐజీ చిలువూరి రమేష్‌బాబు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కె.శ్యామ్ బెనర్జీ, ప్రిన్సిపల్ కె.మేరి బెనర్జీ, తదితరులు పాల్గొన్నారు.
- 15వ వార్డులోని మున్సిపల్ స్కూల్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.



ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఎగురవేసిన ఎంపీపీ శ్రీనివాసరావు



కఠెవరం జెడ్పీహైస్కూల్లో జెడ్పీటీసీ ఉమాప్రణతి

స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే

తెనాలి: ఆంధ్రా ప్యారిస్ తెనాలిలో 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పట్టణ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పట్టణంలో విస్తృతంగా పర్యటించి ఆయా వేడుకల్లో పాల్గొన్నారు. వహబ్‌చౌక్‌లో టూవీలర్స్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే శివకుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అక్కడి సెంటర్లోనే వైఎస్సార్ కాంగ్రెస్ నాయకుడు కుర్రా శ్రీను, తబ్రిఅలం ఆధ్వర్యంలో భారీగా నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే శివకుమార్ పాల్గొని భారీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. వీనస్ థియేటర్ వద్ద తెనాలి పట్టణ మాస్టర్ టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. ఎమ్మెల్యే శివకుమార్ హాజరై జెండా ఆవిష్కరణచేశారు. బుర్రిపాలెంరోడ్డులోని జామియా మసీదు వద్ద షేక్ సమీర్ ఆధ్వర్యంలో జాతీయజెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. శివాజీచౌక్ సెంటర్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాడిబోయిన రమేష్, తోట రఘురామ్, తోట మల్లి ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే శివకుమార్‌కు భారీ బత్తాయిల దండను క్రేన్‌తో వేసి స్వాగతించారు. తదుపరి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీనేత, కఠెవరం ఎంపీటీసీ మైలా భానుప్రసాద్, మిత్రమండలి 77వ స్వాతంత్ర్య దినోత్సవం, ఎమ్మెల్యే శివకుమార్ పుట్టినరోజు సందర్భంగా 'వై నాట్ 175' అన్న అక్షరాలతో ఉంచిన మినార్‌తో 20 అడుగుల పొడవైన 350 కిలోల కేక్‌ను ఆయన సమక్షంలోనే కట్‌చేశారు. జెడ్పీటీసీ పిల్లి ఉమాప్రణతి, మద్దాళి శేషాచలం, దేసు శ్రీనివాసరావు, పెసర్లంక రమణ, చుండూరు సాయి, కొమ్ము రాయల్, కుర్రా శ్రీను, సిరికృష్ణ, ప్రసాదం బాలగురవమ్మ, మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ అవుతు సీతనగేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం అయితానగర్‌లో బీఎస్ఏ సెంటర్లో మేడిశెట్టి కృష్ణ యూత్ ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. సముద్రాల పవన్‌కుమార్ నిర్వహణలో భారీ కేక్‌ను కట్‌చేశారు. ఎమ్మెల్యే శివకుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అక్కడ్నుంచి అయితానగర్‌లోని వైఎస్సార్ సర్కిల్‌లో పూజా ఆనంద్, భేతాళ ప్రభాకర్, అత్తోట చంటి, మున్సిపల్ వైస్‌చైర్మన్ అత్తోట నాగవేణి, కొమ్ము రాయల్, అత్తోట ఆనందరావు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే శివకుమార్ జాతీయజెండాను ఆవిష్కరించారు.

ప్రగడ కోటయ్యనగర్‌లో

తెనాలి: పట్టణ ప్రగడ కోటయ్యనగర్‌లో మంగళవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షుడు జొన్నాదుల వెంకటేశ్వరరావు, కొడాలి శ్రీనివాసరావు, గోలి లక్ష్మీనారాయణ, జోజో కృష్ణ, జొన్నాదుల గోపి, పి.శ్రీనివాసు, అడిగొప్పుల ఉమామహేశ్వరావు పాల్గొన్నారు.



మున్సిపల్ స్కూల్‌లో జాతీయ జెండాను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉమ



జేఎంజే కళాశాలలో జెండా ఎగురవేస్తున్న డాక్టర్ మల్లికార్జునరావు



షారోన్ స్కూల్‌లో విద్యార్థినుల నృత్యాలు

పెన్షనర్స్ అసోసియేషన్‌లో

తెనాలి: స్థానిక కొత్తపేటలోని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సంఘం అధ్యక్షుడు మాచిరాజు రామకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. 96 ఏళ్ల వయోవృద్ధుడు జొన్నలగడ్డ నారాయణమూర్తిని సత్కరించారు. గౌరవాధ్యక్షుడు మాతంగి సత్యసాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు కోటి హరినాధబాబు, బెల్లంకొండ హృదయరాజు, డీవీ సోమయ్యశాస్త్రి, అజ్గర్ అలీ, పినపాటి రవికుమార్, వై.చింపయ్య పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శి బొమ్మదేవర వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు.

వ్యవసాయంలో సంస్కరణల ఫలితమే ఆర్బీకేలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి: రాష్ట్ర వ్యవసాయ రంగంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన విప్లవాత్మక సంస్కరణల్లో రైతు భరోసా కేంద్రాలు ఓ భాగమని, విత్తనం నుంచి పండించిన పంట కొనుగోలు వరకు ఉపయోగపడే ఈ కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ కోరారు. రూరల్ మండలం అంగలకుదురు గ్రామంలో ఉపాధిహామీ నిధులు రూ.20.8 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను, సంగంజాగర్లమూడి గ్రామంలో రూ.21.8 లక్షల వ్యయంతో నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్ని మంగళవారం మధ్యాహ్నం ఆయన ప్రారంభించారు. సభకు తెనాలి ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ, గ్రామంలో 245 మందికిపైగా రైతులకు వైఎస్సార్ రైతుభరోసా సాయం అందజేస్తున్నట్టు గుర్తుచేశారు. కేంద్ర మాజీమంత్రి కొత్త రఘురామయ్య, సుప్రసిద్ధ తత్వవేత్త ఆచార్య కొత్త సచ్చిదానందమూర్తి సహా ఎందరో ప్రముఖులకు ప్రసిద్ధి చెందిన సంగంజాగర్లమూడి వరి సాగుకే కాకుండా నిమ్మ పంటకు పేరెన్నికగన్న గ్రామంగా చెప్పారు. ఏడీఏ ఉషారాణి, పాలడుగు సాంబశివరావు, దేవిరెడ్డి పూర్ణయ్య, రెడ్డి శ్రీనివాస్, శివరామిరెడ్డి, థామస్, ఏఈ వెంకటేశ్వరరావు, కార్యదర్శి విద్యాసాగర్, ఎంపీటీసీ సంధ్యారాణి పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



తెనాలి: కాటరర్స్ అసోసియేషన్, ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో మంగళవారం తెనాలిలో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. స్థానిక భవనంవారి వీధిలోని శశి వేదికలో జరిగిన సభకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వుప్పల వరదరాజులు అధ్యక్షత వహించారు. సీనియర్ క్యాటరర్ గంజి పోలయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరింపజేశారు. అసోసియేషన్ తరపున 100 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల కింద ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఈ ఏడాది రూ.10 లక్షలు ఇచ్చేందుకు నిర్ణయించినట్టు వరదరాజులు చెప్పారు. వీరిలో 30 మందికి ఈ రోజున రూ.10 వేల చొప్పున రూ.3 లక్షలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అద్దేపల్లి రవికుమార్, కోశాధికారి జొన్నలగడ్డ రమేష్‌బాబు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విజయ్ కొల్వర్, బైసాని కిరణ్, ఉమామహేశ్వరరావు, గట్టా శ్రీనివాసరావు, వైతిలక్, మౌర్య సుబ్రహ్మణ్యం, కసమర్లపూడి కోటేశ్వరరావు మాట్లాడారు.

మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలి



ర్యాలీలో మాట్లాడుతున్న బ్రదర్ సాల్మన్

తెనాలిఅర్బన్: మణిపూర్‌లో శాంతి నెలకొల్పే విధంగా కేంద్రం చర్యలు తీసుకోవాలని హోసన్నా ప్రేయర్ మినిస్ట్రీస్ నిర్వాహకులు బ్రదర్ సాల్మన్ కోరారు. మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్‌లో క్రైస్తవులపై దాడుల చేయడం బాధాకరమన్నారు. దాడులకు పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమరావతి ఫ్లాట్స్‌లోని హోసన్నా ప్రేయర్ మినిస్ట్రీస్ నుంచి ప్రారంభమైన శాంతి ర్యాలీ స్టేడియం మీదుగా చెంచుపేట, గవర్నమెంట్ హాస్పటల్ తదితర ప్రాంతాల్లో కొనసాగింది. పలు కూడలిలలో పాస్టర్లు, క్రైస్తవులు రోడ్లపై శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

కార్మిక చట్టాలను సక్రమంగా అమలు చేయాలి

తెనాలిఅర్బన్: కార్మిక చట్టాలను సక్రమంగా అమలు చేయాలని మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ తెనాలి ప్రధాన కార్యదర్శి మంగళగిరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదురు ఉన్న గాంధీ విగ్రహం వద్ద కొద్దిసేపు ఆందోళన నిర్వహించారు. కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గాంధీజి విగ్రహానికి వినతిపత్రాలు తగిలించారు. కార్యక్రమంలో షేక్ మస్తాన్‌వలీ, రాచూరి వెంకటేశ్వర్లు, సుధాకర్, మరియమ్మ, మాధవి, సునీత, గౌరి, శారమ్మ, తదితరులు పాల్గొన్నారు.

- డాల్‌మిల్ ముఠా కార్మిక సంఘం ఆధ్వర్యంలో మార్కెట్‌లోని గాంధీవిగ్రహం వద్ద ఆందోళన నిర్వహించారు. ముఠా కార్మికులకు సమగ్ర చట్టం తేవాలని నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతి పత్రం తగిలించారు. కార్యక్రమంలో గండికోట వెంకటసుబ్బయ్య, చుక్కపల్లి శేషగిరిరావు, స్టాలిన్, శ్రీనివాసరావు, పాదిలి రంగయ్య, వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.